
ఈశ్వర్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , మంగళవారం 27-01-2026 సంపుటి :02 సంచిక : 107 పేజీలు :02 వెల : 3.00


# జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జనవరి 26 :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్?లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్?లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి.





## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి

చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు.

3లో

## బీజేపీ ఆఫీస్‌లో రిపబ్లిక్ డే వేడుకలు




## హార్వర్డ్ కెనెడీ స్కూల్లో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త అధ్యాయం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో తన ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్?ను ఉత్సాహంగా ప్రారంభించారు. రాష్ట్ర పాలనలో ఆధునిక దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా ఆయన ఈ శిక్షణలో పాల్గొన్నారు.రాష్ట్ర పాలనలో ఆధునిక దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా ఆయన ఈ శిక్షణలో పాల్గొన్నారు. కోర్సులో సీఎం పాల్గొన్నారు. ఈ క్రమంలోనే సెషన్‌తో తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమై, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి.ఇందులో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్స్‌లో సీఎం రేవంత్?రెడ్డి చురుగ్గా పాల్గొంటున్నారు. బోస్టన్ నగరంలో ప్రస్తుతం వాతావరణం అత్యంత కఠినంగా

2లో

## కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 26:** గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను

3లో

# ముత్తునూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం







**తెలంగాణ జీవగడ్డ, వెల్గటూర్**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ, ఎత్తిపోతల పథకం ఆఫీస్, కుల సంఘ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు.







# హార్వర్డ్ కెనెడీ స్కూల్లో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త అధ్యాయం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ప్రతిష్ఠాత్మకమైన హార్వర్డ్ కెనెడీ స్కూల్?లో తన ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్?ను ఉత్సాహంగా ప్రారంభించారు. రాష్ట్ర పాలనలో ఆధునిక దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా ఆయన ఈ శిక్షణలో పాల్గొన్నారు. కోర్సులో సీఎం పాల్గొన్నారు. ఈ క్రమంలోనే సెషన్‌తో తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమై, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి.ఇందులో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్స్‌లో సీఎం రేవంత్?రెడ్డి చురుగ్గా పాల్గొంటున్నారు. బోస్టన్ నగరంలో ప్రస్తుతం వాతావరణం అత్యంత కఠినంగా ఉంది. 'ఫెర్న్' మంచు తుఫాను కారణంగా అక్కడ వింటర్ ఎమర్జెన్సీ విధించారు. సుమారు 2 అడుగులకు పైగా మంచు పేరుకుపోయింది. ఉష్ణోగ్రతలు మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఇంతటి గడ్డకట్టే చలిని కూడా లెక్కచేయకుండా సీఎం రేవంత్?రెడ్డి తన తరగతులకు హాజరవుతుండటం గమనార్హంప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల ప్రముఖులతో కలిసి సీఎం ఈ నాయకత్వ మెలకువలను నేర్చుకుంటున్నారు. ఈ శిక్షణ ద్వారా పొందిన విజ్ఞానం భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధికి, పాలనా పరమైన సంస్కరణలకు దోహదపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా విద్యార్థిగా మారి హార్వర్డ్ వంటి సంస్థలో శిక్షణ పొందడం రాజకీయాల్లో ఒక ఆసక్తికర పరిణామమని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి



హైదరాబాద్, జనవరి 26: మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్?లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్?ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు.నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్?మంటూ రైతుల అకౌంట్?లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే

గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్, జనవరి 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పైకాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ హోదాలో ఉన్న స్పీకర్?ను అవమానించినందుకు కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'సభాపతిని ధృతరాష్ట్రుడితో పోల్చడం ఏమిటి? సభ్యుడిగా మీకు సంస్కారముందా? ముఖ్యమంత్రిని అవమానించడం మీది ఏ రాజనీతి మీ నాయన కేసీఆర్ రాజ్యాంగంతో తెలంగాణ వచ్చిందని చెబుతూ అవమానిస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేకులుగా మారి, రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లు నాటకాలు వేస్తున్నారు, నాటకాలు ఆడిస్తున్నారు' అని ఎమ్మెల్సీ విమర్శించారు.

**ఫ్రస్ట్రేషన్‌తో నాటకాలు..**

అద్దంకి ఇంకా మాట్లాడుతూ.. 'మీరు, పది మంది గురించి మాట్లాడుతున్నారు.. కానీ 39 మందిని మీ పార్టీలో చేర్చుకున్న మిమ్మల్ని ఏమనాలి? మీరు చేసిన రాజ్యాంగ ద్రోహాన్ని ప్రజలు మననం చేసుకుంటున్నారు. ఫ్రస్ట్రేషన్?తో చేస్తున్న మీ నాటకాలను ప్రజలు తిరస్కరించారు. మీరు ప్రతిపక్ష నాయకులుగా ఉండటం దురదృష్టకరం. ఇప్పటికైనా మీరు చేసిన తప్పును గమనించి క్షమాపణ చెబితే మంచిది' అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



# బీజేపీ ఆఫీస్‌లో రిపబ్లిక్ డే వేడుకలు



**కాంగ్రెస్‌పై రామచందర్ రావు విమర్శలు**

తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై రామచందర్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.హైదరాబాద్, జనవరి 26: తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్?ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్?ది అంటూ విరుచుకుపడ్డారు.రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. సీఐఆర్‌పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్?కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్?ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్?ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్?తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్?ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# ‘ఇరుముడి’తో వస్తున్న రవితేజ!




ఫస్ట్ లుక్ అదిరింది

రవితేజ పుట్టిన రోజు సందర్భంగా.. మైత్రీ మూవీ మేకర్స్ మాస్ మహారాజా ఫ్యాన్స్‌కు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు.ఇటీవల భర్త మాశయిలకు విజ్ఞప్తి అంటూ మంచి విషయాన్ని తన ఖాతాలో వేసుకున్న మాస్ మాహరాజా రవితేజ తన తదుపరి ప్రాజెక్టును రివీల్ చేశాడు. మజిలీ, నిన్ను కోరి వంటి బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రాల దర్శకుడు శివ నిర్వాణ డైరెక్షన్‌లో చేస్తున్న సినిమా నుంచి అప్డేట్ వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ మూవీని నిర్మిస్తోంది. అయితే.. రవితేజ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఈ చిత్రం ఫస్ట్ లుక్ రివీల్ చేశారు.రవితేజ 77 వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి ఎవరు ఊహించని విధంగా ఇరుముడి అనే టైటిల్ ఫిక్స్ చేసి ఫ్యాన్స్‌కు, సినీ లవర్స్‌కు గట్టి షాక్ ఇచ్చారు. టైటిల్ గురించి తెలుసుకున్న వారంతా షాక్ అవుతున్నారు. చాలా రోజుల తర్వాత రవితేజ నుంచి కంటెంట్ బేస్డ్ సినిమా వస్తోందని ఎగిరి గంతేస్తున్నారు.కాగా ఈ సినిమాలో ప్రియా భవాని శంకర్ కథానాయికగా నటిస్తోండగా సాయి కుమార్, బేబీ నక్షత్ర కీలక పాత్రలు చేస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు వచ్చే అవకాశం ఉంది.




# ‘మన శంకరవరప్రసాద్ గారు’ జర్నీ ఇదే



చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో రూపొందిన ‘మన శంకరవరప్రసాద్? గారు’ చిత్రం సంక్రాంతి బరిలో విడుదలై భారీ విజయాన్ని అందుకొంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ అతిథి పాత్రలో నటించిన ఈ సినిమా రూ.350 కోట్లకుపైగా వసూళ్లతో టాలీవుడ్? రికార్డులు బద్దలుకొడుతోంది. తాజాగా మేకర్స్ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది.